

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 50 | శుక్రవారం 29, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ, మే 28 : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకిత భావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడిఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా

- ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు
- మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్





అమరావతి, మే 28 : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే

2 లో

## సిద్ధరామయ్య రాజీనామా

### డీకే శివకుమార్ నివాసంలో సంబరాలు!



కర్ణాటక, మే 28 : కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నేడు తన అధికారిక నివాసం 'కావేరి'లో ఏర్పాటు చేసిన అల్పాహార విందు సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ తదుపరి సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ వార్త వెలువడగానే బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసం వద్ద

2 లో

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- గొల్లపూడిలో ఎన్టీఆర్ విహానికి దేవినేని నివాళి
- ఆత్మగౌరవాన్ని పరిచయం చేసిన మహానేత అని అంజలి



విజయవాడ, మే 28 : మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతిని గొల్లపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఎన్టీఆర్‌కు పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసి రాజకీయ రంగంలో ధ్రువతారగా వెలిగారని ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 'ఆత్మగౌరవాన్ని' పరిచయం చేసిన ధీరుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడని ఉద్ఘాటించారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయకత్వంలో పార్టీని కాపాడి.. 44 ఏళ్లుగా బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ

2 లో

## మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

- టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ
- తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- తెలుగుదేశంపై మాజీమంత్రి రోజా ఘాటు విమర్శలు




తిరుపతి, మే 28 : తెలుగుదేశం పార్టీ, మహా నాడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శ లు గుప్పించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆమె.. టీడీపీ, సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.. టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును లక్ష్యంగా చేసుకుని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఒక 'బోగస్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించిన రోజా, ఆ పార్టీకి కోటి మంది సభ్యులు ఉ

2 లో

## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

- భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా
- 5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు

మాస్కో, మే 28 : రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం

2 లో



## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

- పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం
- 11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు
- మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్

అమరావతి, మే 28 : 11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు.

2 లో

# సంపాదకీయం

## తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసర మైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేం దుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మం త్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్‌లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎం ఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మె ల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయా లనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపి స్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలు వురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వా న్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూ హ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నా రు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్ద తుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనా లు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి.దీంతో బలం 144కు చేరింది. రెండు కూట ముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6 నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరు న్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామా లకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చునేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ),తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్ కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నా లు జరుగుతు న్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుం డా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది.

## మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు



ఒంగోలు,(ప్రజా సీమ) మే 28 : మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ గారు ప్రజాసేవలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మహానేత అన్నారు. ఎన్టీఆర్ గారు కళారంగంలో తన అద్భుతమైన ప్రతిభతో కోట్లాది మంది అభిమానులను ఆకట్టుకుని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన పాత్రలు న్యాయం, ధర్మం, పరోపకారం వంటి విలువలను ప్రజల హృదయాల్లో నాటే విధంగా ఉండటం విశేషమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ గారని, భారతీయ చలనచిత్ర రంగానికి, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు ఆయన అందించిన సేవలు అపూర్వమైనవని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

_న్నారని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు. 1994లో ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ ఘన విజయం సాధించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 'మీకోసం వస్తున్నా' పాదయాత్రతో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లి 2014లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తావించారు. అసత్య ప్రచారాలతో వచ్చిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. గుడివాడ వైసీపీ నేతలు ఇప్పటికీ అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళలను అవమానించిన, దుర్భాషలాడిన వైసీపీ నేతలకు ప్రజలే గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి.. 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని దేవినేని ఉమ తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదాన్ని, చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి చాటారని వెల్లడించారు. యువగళం ద్వారా లోకేశ్ మూడోతరం నాయకత్వాన్ని నిరూపించుకుని పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. నందమూరి బాలకృష్ణ హిందూపురంలో అభివృద్ధి పనులు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా మరిన్ని సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నారా భువనేశ్వరి ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, బ్లడ్ బ్యాంక్, సంజీవని వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సమన్వయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## సిద్ధరామయ్య రాజీనామా

పండుగ వాతావరణం నెలకొంది. ఆయన మద్దతుదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. క్యాబినెట్ సహచరులతో జరిగిన సమావేశంలో సిద్ధరామయ్య తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. తదుపరి సీఎంగా డీకే శివకుమార్‌ను నియమించాలని కాంగ్రెస్ అధిష్ఠానం తనకు సూచించిందని ఆయన మంత్రులకు తెలిపినట్టు సమాచారం. ఈ ప్రకటన సమయంలో సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారని, "ఇంతకాలం నేను చేసిన పనుల పట్ల సంతృప్తిగా ఉన్నాను" అని తన సహచరులతో అన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ మధ్యప్రదేశ్‌లో వ్యక్తిగత పర్యటనలో ఉన్నందున, సిద్ధరామయ్య మధ్యాహ్నం లోక్ భవన్‌కు వెళ్లి తన రాజీనామా పత్రాన్ని సమర్పించనున్నారు. అనంతరం సాయంత్రం 3 గంటలకు తన మరో అధికారిక నివాసం 'కృష్ణ'లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడనున్నారు. సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్‌కు సీఎం పీఠం ఖాయమైందని మంత్రి హెచ్.కె. పాటిల్ కూడా ధృవీకరించారు.

## ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా..

ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు.

## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి.మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేక పోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.

## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు.

## మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

న్నారని చెప్పుకుంటున్నప్పటికీ మహానాడును చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఉత్సాహం కనిపించడం లేదన్నారు. మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అందుకే రికార్డ్ డ్యాన్సులు వేసి పార్టీ క్యాడర్‌ను కూర్చోబెడుతున్నారని అంటూ ఎద్దేవా చేశారు. మహానాడును ఉద్దేశించి 'ఇది మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, భూతునాడు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.సూపర్ సిక్స్ హామీల గురించి ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పకుండా తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇక, చంద్రబాబు.. హెరిటేజ్ ఆస్తుల్లో తన తల్లి, చెల్లికి ఎంత ఆస్తులు ఇచ్చారో చెప్పగలరా అని రోజా ప్రశ్నించారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో కూడా ప్రజలకు తెలియదు.తల్లికి, చెల్లికి సహాయం చేసినట్టు ఒక్క ఫోటోఅయినా చూపించగలరా అని విమర్శించారు. ఈ దేశంలో జగన్ తన చెల్లికి ఇచ్చినంత ఆస్తులు మరెవ్వరూ ఇవ్వలేదని రోజా వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై కూడా రోజా స్పందించారు.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వివేకా హత్య జరిగిందనిగుర్తుచేస్తూ,అప్పట్లో నిందితులను ఎందుకు పట్టుకోలేక పోయారని ప్రశ్నించారు. వివేకా కేసులో నిందితుడైన దస్తగిరికి టీడీపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.చంద్రబాబు కేసులు వాదించే లాయరే ప్రస్తుతం దస్తగిరికి లాయర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ అంటూ రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారని, వెన్నుపోటు పొడిచారని, ఆయన పార్టీని దొంగతనంగా లాక్కున్నారని ఆరోపించారు. పెద్ద ఎన్టీఆర్‌కు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు.

# మిట్స్‌సెట్-2026 అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

## - యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన మిట్స్‌సెట్-2026 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఈ నెల 27వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్,బీబీఏ,బీసీఏ,ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో కౌన్సెలింగ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో సర్టిఫికేట్ వెరిఫికేషన్,ఆప్షన్ ఎంట్రీ,అడ్మిషన్ గైడెన్స్ మరియు సీట్ అలాట్‌మెంట్ వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు,మిట్స్‌సెట్ స్కోర్ కార్డ్ మరియు గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు కళాశాల అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.ఎ౯ం.ఖఎ.ఱఅలో అందుబాటులో ఉన్నాయని రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ తెలిపారు. ప్రెస్ మీట్ నందు ప్రో ఛాన్సలర్ ద్వారకానాథ్,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కడప-చెన్నై ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఉపాధి హామీ పనికి వెళ్తున్నమహిళ మృతి



పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి వద్ద దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధి హామీ పని పథకం కోసం పొట్టకూడు కోసం వెళ్తున్న 60 ఏళ్ల మహిళను లారీ ఢీకొట్టడంతో ఘటన స్థలంలోనే ఆమె మృతి చెందింది. ప్రమాదానికి గురైన తుమ్మలూరు లక్ష్మీ నరసమ్మ (60) రెడ్డిపల్లి హరిజనవాడకు చెందినవారు. ఈ మహిళ గ్రామంలోని హరిజనవాడ నుంచి ఉదయం 6 గంటల సమయంలో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న సమయంలో రెడ్డిపల్లి చెరువు కట్ట దగ్గర రైల్వే కోడూరు నుంచి కడప వైపు వేగంగా వస్తున్న ఒక లారీ ఆమెపై ఢీకొట్టి ఆమె పైనుంచి వెళ్ళింది తీవ్రమైన గాయాలతో ఘటన స్థలంలోనే ఆమె ప్రాణాలు విడిచింది. ప్రమాదం జరిగిన వార్త తెలియగానే గ్రామస్తులు గ్రామంలో విషాదం అలముకుంది. లక్ష్మీ నరసమ్మ కుటుంబం కన్నీరు మునిగిపోతోంది. ఆమె కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో ఈ ప్రమాదం మరింత వేదన కలిగించింది. స్థానికులు రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుండడం వలన భయానక పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు తెలియజేశారు.

# తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

## - మహానాడు ముగింపులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారకరామారావు 104వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహానాడు పరిశీలకులు నెట్టెం వెంకటేష్,పట్టణ అధ్యక్షుడు అరుణ్ తేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ సర్కిల్లో తెలుగుదేశం కుటుంబ సభ్యులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమం అంటే భారతదేశంలో మొదటగా ప్రవేశపెట్టి ఆంధ్ర ప్రజల ఆరాధ్య దైవంగా నేటికీ చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,మార్పురి గాంధీ,రాటకొండ భారతి,శ్రీరామ నాగమణి,శ్రీరామ వినోద్,జెసిబి వేణు,మంగళ ప్రభాకర్,ఐటిడిపి నాయకులు శ్రీరామ్ వాల్మీకి,టౌన్ బ్యాంకు డైరెక్టర్ సోమశేఖర్ నాయుడు,మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,తమ్మిశెట్టి రామకృష్ణ,డి.రమేష్ రెడ్డి,కొప్పల హరినాథ్,జెసిబి వేణు,మస్తాన్ వలి,సుబ్రహ్మణ్యం రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ రాజకుమార్,దుబ్బిగాళ్ల భాస్కర్,రవి నాయక్,జాఫరున్నిసా,వేమయ్య,ప్రణవ్ రాయల్,పూలకుంట్ల హరిబాబు,బాలవూలి శేఖర్,నాయి బ్రాహ్మణ సంఘం

# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు

## - కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,శాసనసభ్యులు షాజహాన్ బాషాలు పేర్కొన్నారు. మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం స్టెప్ మరియు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు సినీ రంగంలో అపూర్వమైన కీర్తిని సాధించడమే కాకుండా,తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. 1949లో మనదేశం. సినిమాతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన,సామాజిక,చారిత్రక,పౌరాణిక చిత్రాల్లో నటించి కోట్లాది ప్రజల అభిమానాన్ని సంపాదించారని తెలిపారు. ముఖ్యంగా శ్రీరాముడు,శ్రీకృష్ణుడు,పరమశివుడు వంటి పాత్రల ద్వారా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా కూడా ఎన్టీఆర్ ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా తాలూకాలను మండలాలుగా విభజించి గ్రామీణ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేశారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం,రూ. 2లకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడం వంటి నిర్ణయాలు దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎన్టీఆర్ మాట ఇచ్చిన వెంటనే అమలు చేసే దృఢ సంకల్ప నాయకుడన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా భావించి అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కార మార్గాలు చూపిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆలోచనలు,ప్రజాసేవా తత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు సినీ పరిశ్రమకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన మహానటుడని తెలిపారు. పౌరాణిక,చారిత్రక,సామాజిక చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. సినీ రంగంలో సాధించిన ప్రజాదరణను ప్రజా సేవకు వినియోగించి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సంక్షేమానికి కృషి చేశారని పేర్కొన్నారు. కళాకారుడిగా మాత్రమే కాకుండాసమాజసేవకుడిగా కూడా ఎన్టీఆర్ చిరస్మరణీయుల య్యారన్నారుజిల్లాటూరిజం శాఖ అధికారి నాగభూషణం,డీఎల్‌డీఓ లక్ష్మీపతి,టిడిపి నాయకులు రెడ్డి రాయల్,జిల్లా క్రీడల అధికారి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం

## - హాజరైన ఆర్ఎంఓ రాధిక,సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ

## - అమ్మాయిలు నెలసరిపై అపోహలు వీడాలని సూచనలు





మదనపల్లె (ప్రజా సీమ) : ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రుతు క్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పోర్డు సంస్థచే ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్థానిక శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోర్డ్ సంస్థ అధ్యక్షురాలు జల్లా లలితమ్మ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మదనపల్లె,పెద్దమండ్యం,తంబళ్లపల్లి మండలాల్లో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు సుమారు 200 మంది కిషోర బాలికలచే పీరియడ్స్ సమయంలో వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో నమోదు చేసిన సమస్యలను వివరిస్తూ,వీటి ఆధారంగా బుక్ లెట్ ను రూపొందించడం జరిగిందని ప్రకటించారు. ఇందులో పాల్గొన్న అత్యధిక మంది అమ్మాయిలు పీరియడ్స్ వచ్చిన మొదటి రోజు పాఠశాలకు హాజరు కావడం లేదని,పౌష్టికాహారం,మాంసము, గుడ్లు,పాలు,పెరుగు,సరియైన ఆకుకూరలు,తీసు కోవడం లేదని,ఆ సమయంలో ప్రతి రోజు స్నానం చేయడం లేదని వెల్లడైందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాధిక మాట్లాడుతూ నెలసరి అనేది ప్రతి మహిళకు సహజ సిద్ధంగా జరిగే సాధారణ ప్రక్రియ,దీని గురించి సిగ్గు,బిడియం లేకుండా మాట్లాడాలి,చర్చించాలన్నారు. అంతేకాకుండా కిషోర బాలికలలో ఎక్కువ శాతం రక్తహీనత కలిగిన వారి శాతం అధికంగా నమోదవుతోందని,ఇందుకు కారణం సరైన పోషకాలు తీసుకోకపోవడం,పిరియడ్ సమయంలో మూఢనమ్మకాలతో సమయానికి ఆహారాన్ని తీసుకోకపోవడమే కారణమన్నారు. వీటిని అధిగమించి కిషోర బాలికలు మంచి ఆహారాన్ని తీసుకోవాలని,అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యులు పసల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంటికి ఇల్లాలు దీపం,మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ప్రతి అమ్మాయికి హార్మోన్స్ ప్రభావం వలన రుతుక్రమ ప్రక్రియ ప్రారంభమవుతుందని,దీని గురించి ఎవరు భయపడకూడదని,ఆరోగ్యం గా ఉన్నట్లు గుర్తించాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్లను సంప్రదించాలని చెప్పారు. ఇందులో భాగంగా ఫోర్డ్ సంస్థ రూపొందించిన బుక్లెట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నిర్మల,శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాల అధ్యాపకురాలు అనిత,ఫోర్డ్ సిబ్బంది జలజ,గౌరీ,భువనేశ్వరి,రెడ్డె మ్మ,అనిత,సుభాషిని, జయలక్ష్మి,ప్రభావతి,స్వర్ణ కుమారి,ఎం.నరసింహులు మరియు పెద్ద మండ్యం,మదనపల్లె మండలాల కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కలకడలో ఘనంగా రెండో రోజు వర్చువల్ మహానాడు వీక్షణ




కలకడ(ప్రజా సీమ):కలకడ మండలంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడు రెండో రోజు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు చంద్రమోహన్, మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణ నాయుడు, మాజీ సర్పంచ్ త్యాగరాజు, సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి, రంగాన్ని ప్రసన్న నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహానాడులో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించిన విషయాలను కార్యకర్తలకు వివరించారు. కలకడ మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మహానాడును ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# బి.కొత్తకోటలో కన్నుల పండుగలా పసుపు పండుగ

## - హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,మాజీ ఎమ్మెల్యే జి.శంకర్





బి.కొత్తకోట (ప్రజా సీమ) : యుగపురుషుడు,తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా గురువారం మహానాడు వేడుకలను రెండవ రోజు తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట క్లస్టర్-8 రాధ కళ్యాణ మండపంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు,మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్,ఎమ్మెల్సీ కళ్యాణ్, పరిశీలకులు దినేష్ రెడ్డి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మైనారిటీ నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి,కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యాశాఖ నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు సుపరిపాలన అందించారని కొనియాడారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి వినూత్న పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రశంసించారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ బాబు పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు.పార్టీ శ్రేణులు ఐక్యతతో ముందుకు సాగి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి బి.కొత్తకోట మండల అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,కుడుము శ్రీనివాసులు,సాగర్ కుమార్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,మైనారిటీ నాయకులు మరియు ఎన్టీఆర్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులతో పుల్లంపేట మండలంలో వర్చువల్ మహానాడు విజయవంతం





పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:పుల్లంపేట మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వర్చువల్ మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. టి. కమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పుల్లంపేట శ్రీనివాస కళ్యాణ మండపంలో క్లస్టర్-8 పరిధిలో వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా అప్పయ్యరాజుపేట క్లస్టర్-9 పరిధిలో కూడా మహానాడు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి, అబ్జర్వర్ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, భీముశేఖర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ అనపాల చంద్ర, జీ.కే. సుబ్బారెడ్డి, పోలినేని సుబ్బరాయుడు నాయుడు, రాజారెడ్డి, పంజిగల వెంకట్, పేరూరు హరి, సింగమాల రెడ్డయ్య రెడ్డి .రామచంద్ర రెడ్డి జన సమూహం ముఖ్య పాత్ర పోషించారు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.మహానాడు కార్యక్రమంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రాజకీయ,సినీ రంగాలలో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్


## - విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి
## - మదనపల్లిలో అట్టహాసంగా ముగిసిన మహానాడు





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయ,సినీ రంగాలలో చెరగని ముద్రవేశారని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి పేర్కొన్నారు.ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని గురువారం మహానాడు రెండో రోజు 6వ క్లస్టర్ పరిధిలో ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరుకాగా పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో మహానాడు వేడుకలు అద్భుతంగా జరిగాయని ప్రశంసించారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీని అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు.ఆయన పాలనను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.అనంతరం పచ్చిపాల రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో స్త్రీ శక్తి థీంతో మహానాడు-2026ను దిగ్విజయంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పౌరాణిక చిత్రాలలో రాముడిగా,కృష్ణుడి పాత్రలలో రక్తికట్టించడమే కాకుండా,ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ బాబు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.మహానాడును విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ స్టేట్ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి రామాంజులు,మార్పూరి నాగార్జున బాబు,తమ్మిశెట్టి రామకృష్ణ,కలిశం ప్రకాష్ నాయుడు,మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి,దాదు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకున్న వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి





రైల్వే కోడూరు ( ప్రజా సీమ). రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం లోని వై కోట గ్రామం నందు గంగమ్మ తల్లి జాతర పురస్కరించుకొని వైసీపీ సీనియర్ నాయకులు సి డి నాగేంద్ర, మల్లెం ఈశ్వరయ్య, మణి, మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతరలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబు రెడ్డి,మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్,సర్పంచులు దార్ల చంద్రశేఖర్, ఆర్వి రమణ, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, చెంగల్ రెడ్డి, ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, కోడూరు మణి, లత, కృష్ణారెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్,బై రెడ్డి అనిల్ రెడ్డి, శ్రీరాములు,పవన్ రెడ్డి, ఎమ్మిడి దేవా ,మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజా దర్బార్.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. నేడు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు రైల్వే కోడూరు రాఘవరాజుపురం టీడీపీ పార్టీ ఆఫీస్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి విన్నపాలను( అర్జీలు) స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా



తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన వైసిపి మైనార్టీ నాయకులు సుంకేసుల రఫీ






రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా వైసిపి మైనార్టీ నాయకులు సుంకేసుల రఫీ చెన్నరాజుపోడు గ్రామంలోని ఈద్గా వద్ద గ్రామంలోని ముస్లిమ్ సోదరులు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, రఫి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రార్థనల అనంతరం సుంకేసుల రఫీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, యువకులు, వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819



# సంక్షేమ సారధికి మహానాడు సాక్షిగా ఘన నివాళులు

**- మహానాడులో మహిళాకు పెద్ద పీట - రాజంపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ కు తెలుగు తమ్ముళ్ల అశ్రునివాళి - పది క్లస్టర్లలో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్ళు - మహానాడును సూపర్ సక్సెస్ చేసిన చమర్తి చొరవ - మన పార్టీ మన భవిష్యత్తు అంటూ శ్రేణులకు దిశా నిర్దేశం - పార్టీకి ప్రాణం కార్యకర్త, కార్యకర్తకు అండగా టిడిపి పార్టీ - టీడీపీ బ్రాండ్ తో రాష్టానికి పెట్టుబడుల వెల్లువ - టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**










రాజంపేట(ప్రజా సీమ) : సంక్షేమ సారధికి మహానాడు సాక్షిగా తెలుగు తమ్ముళ్లు ఘన నివాళులర్పించారు.ఆంధ్రుల అన్నగా ఆత్మగౌరవానికి,ప్రతీకగా, సంక్షేమానికి సారధిగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ని స్మరించుకుంటూ ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ బ్రాండ్ మరింత పెరిగేలా ముందుకు కదులుతామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పది క్లస్టర్లలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ కి ఘన నివాళులర్పిస్తూ,మహానాడును మెగా సక్సెస్ చేశారు. నియోజకవర్గ పరిధిలోని రాజంపేట,రాజంపేట రూరల్, నందలూరు,ఒంటిమిట్ట, సిద్ధవటం, సుండుపల్లి,వీరబల్లి మండలాలలో రెండవ రోజు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ఘన నివాళులు అర్పించడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు.



**గౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ**



రాజకీయాలలో గౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని,సామాన్య రైతు కుటుంబం నుంచి దేశ ఉన్నత స్థానానికి ఎదిగే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకే ఉందని,అణగారిన వర్గాలకు అండగా,సామాన్య కార్యకర్తకు భరోసాగా,ప్రజలకు బాసటగా,అభివృద్ధికి చిరునామాగా,సంక్షేమానికి సారధిగా తెలుగుదేశం పార్టీ పాలకులు నిలుస్తారని,అందుకే ఎక్కడికి వెళ్ళినా తెలుగుదేశం పార్టీ అంటే ఒక గౌరవం లభిస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మహానాడు వేడుకలలో రెండవ రోజు ఆయన నియోజవర్గంలోని 10 క్లస్టర్లను పరిశీలించి కార్యకర్తలకు మరింత ఉత్తేజాన్ని అందించారు.తెలుగుదేశం పార్టీలో అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం పార్టీని స్థాపించారని,అదే స్ఫూర్తితో తెలుగువారు తల ఎత్తుకునేలా గతంలో హైదరాబాదులో సైబరాబాద్ ను నిర్మించామని,నేడు దేవతల రాజధాని అమరావతిని ఆంధ్ర ప్రజల రాజధానిగా తీర్చిదిద్దబోతున్నామని,ఇది ప్రతి తెలుగుదేశం నాయకునికి కార్యకర్తకు తల ఎత్తుకొని సగౌరవంగా మాది తెలుగుదేశం పార్టీ అని చెప్పుకునెలా చరిత్రలో నిలిచిపోనున్నదని ఆయన తెలియజేశారు.

టిడిపి అంటే ఒక బ్రాండ్ అని విజన్ 20-20 అయినా నేడు విజన్ 2040 అయినా రాష్ట్ర భవిష్యత్తు కోసం,యువత భవిష్యత్తు కోసం,మహిళలకు సముచిత స్థానం కల్పించడం కోసం మాత్రమే ముందు చూపుతో విజనరీ నాయకుడు శ్రీ చంద్రబాబు నాయుడు చేస్తున్న పాలనకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని,దాచుకోవడం దోచుకోవడం తప్ప ఏమీ తెలియదు అరాచక పార్టీలకు తెలుగుదేశం పార్టీ గొప్పతనం తెలియదని,అందుకే నిజమైన తెలుగుదేశం కార్యకర్త ఎప్పటికీ ఇతర పార్టీలకు జై కొట్టరని ఆయన తెలుగు చేశారు. మహానాడులో 33 శాతం మహిళలకు సీట్ల రిజర్వేషన్లు తీసుకువచ్చి మహానాడులో మహిళా నాడుగా మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆయన కొనియాడారు.రానున్న ప్రతి ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడుతుందని,ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలుగుదేశం జెండా దిమ్మను కూడా కదల్చలేరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర/పార్లమెంట్/ మార్కెట్ కమిటీ చైర్మన్ లు / సొసైటీ చైర్మన్లు / రాష్ట్ర డైరెక్టర్లు /నియోజకవర్గ/ మండల అధ్యక్షులు / ప్రధాన కార్యదర్శులు / గ్రామ అధ్యక్షులు/ బూత్ కన్వీనర్లు/ యూనిట్ ఇన్చార్జిలు/ క్లస్టర్ ఇంచార్జిలు /నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు ఎన్టీఆర్ -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు**



గుడివాడ మే 28:తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు అన్న ఎన్టీఆర్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్ శిఖరాగ్రాన నిలుస్తారన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. "జోహార్ ఎన్టీఆర్" అంటూ నినాదాలు చేస్తూ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మాట్లాడుతూ బలమైన పునాదులతో పార్టీని నెలకొల్పి రాష్ట్ర దశ దిశ మార్చిన మహానాయకుడు ఎన్టీఆర్అన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిపేదవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొని యాడారు .రాష్ట్రంలో గొప్ప సంస్కరణలు తెచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్,తెలుగు ప్రజల చరిత్రలో శిఖరాగ్రాన ఉన్న మహా మనిషి అన్నారు. జయంతి వేడుకల్లో నివాళులు అర్పించడం గర్వంగా భావిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్‌మోహన్‌రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన నాయకులు సాయన రాజేష్, బిజెపి నాయకులు అంగడాల సతీష్, యర్రపోతు అర్జున్, టిడిపి నాయకులు వంగపండు ఆదినారాయణ, శైలజ, స్టేడియం కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం, చీరల పంపిణీ

గుడివాడ, మే 28: ఎన్.టి.ఆర్ జయంతి సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. స్థానిక ఏలూరు రోడ్డులోని కర్ల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ఎన్టీఆర్ స్టేడియం మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ సహకారం అందించారు. కార్య క్రమంలో వృద్ధులకు భోజనాలు అందజేసి, చీరలు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గుడివాడ పట్టణ ప్రముఖులు వడ్లమూడి నరసింహారావు, వేమూరి ఆంజనేయులు, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, పుట్టి వెంకటేశ్వరావు, జాజుల తాతారావు, కర్ల సుధాకర్‌లు పాల్గొన్నారు.

# కోలాహలంగా పెనమలూరు నియోజకవర్గంలో మహానాడు వేడుకలు



(ప్రజా సీమ):మే 28(పెనమలూరు): నియోజకవర్గ పరిధిలోని 10 క్లస్టర్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులతో మహానాడు వేడుకలు కోలాహలంగా, సందడిగా నిర్వహించారు. మహానాడు పురస్కరించుకుని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పోరంకి సెంటర్‌లోని నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావేళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గారు స్వయంగా పర్యవేక్షిస్తూ కార్యకర్తలు, నాయకులు, మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. మహానాడు సందర్భంగా ఆయా క్లస్టర్లను పసుపు జెండాలు, పార్టీ అధినేతల ఫ్లెక్సీలతో అలంకరించారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో 5వ క్లస్టర్ ఆధ్వర్యంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గారు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ ప్రసంగాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. డిజిటల్ వేదికగా నిర్వహిస్తున్న 44వ మహానాడు కార్యక్రమంలో 10 క్లస్టర్ల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గారు ప్రసంగించారు. టిడిపి జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నారా లోకేష్ ఆలోచనతో నియోజకవర్గ పరిధిలో డిజిటల్ వేదికగా మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు పార్టీకి శ్రీశక్తిగా నిలుస్తున్నారని, చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో మహిళలు చేసిన పోరాటాన్ని మరువలేమన్నారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరని, అభిప్రాయ భేదాలను పక్కనబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టిడిపి కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రతి కార్యకర్త సోషల్ మీడియా వారియర్‌గా మారాలని సూచించారు. గత ఐదేళ్లలో జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రశ్నించిన వారిపై కేసులు, దౌర్జన్యాలు జరిగాయని విమర్శించారు. రెండేళ్లలోనే పెనమలూరు నియోజకవర్గంలో రూ.260 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రైవేటు భాగస్వామ్యంతో గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.17.60 కోట్ల చెక్కులు అందజేయడం సాధారణ విషయం కాదన్నారు. అలాగే పెన్షన్లు, "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా ప్రజలకు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. టిడిపి కార్యకర్తగా, కుటుంబ సభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గారు పేర్కొన్నారు. పేదల సొంతింటి హక్కులను 306 జీవో ద్వారా నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, నాయకుల సహకారంతో పెనమలూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకొండ శేషకుమారి, సంగేపు రంగారావు, అబ్దుల్ సలాం, ఇర్ఫాన్ భాషా, కలపాల శ్రీధర్, కొమ్మినేని శ్రీనివాసరావు, మాబు సుభాని, తోటకూర ఉదయ భాస్కర్, పండల రజిని, అనగాని నవ్య, పులి విజయ్, అనంతనేని ఆజాద్, తుమ్మల రామ్ కుమార్, వెలగపూడి శంకర్ బాబు, పార్టీ పరిచేలో రమణ, ఎమ్మెల్యే సతీమణి బోడె హేమ, ఇమామ్ వెంకటేశ్వరరావు, రాఘవేంద్రరావు, పవన్, సుంకర సాయి, కోనపల్లి వాసు, జంపాల గురునాధరావు, చిరంజీవి, హుద్దూస్, ఎనిగళ్ళ కుటుంబరావు, వేమూరి శ్రీనివాసరావు, కొండ ప్రవీణ్, కాటూరి యుగబాబు, సురపనేని శేషవరప్రసాద్, పామర్తి శ్రీనివాసరావు, కలపాల మల్లేశ్వరరావు, పోతురెడ్డి అంజిబాబు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, కాటూరి శరత్, భీముడోలు జయరాజు, వేమూరి విజయ్ కుమార్, కోట అంజయ్య, కొడాలి రాకేష్, పోతురాజు రాము, తోకల విజయ ప్రకాష్, సజ్జా మధు, గంట పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతి



నరసరావు పేట,మే 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతి ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు మరియు ఇతర పోలీసు అధికారులు కలిసి ఎన్టీఆర్ గారి చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నందమూరి తారక రామారావు గారు అసాధారణ క్రమశిక్షణ,పట్టుదలతో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ఎదిగారన్నారు. కేవలం సినీ రంగంలోనే కాకుండా, రాజకీయాల్లోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ప్రభంజనం సృష్టించి ముఖ్యమంత్రి అయ్యారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. క్రమశిక్షణ, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఆయనకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రదానం చేసిందన్నారు. ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏడాది మే 28 వ తేదీన ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



(ప్రజా సీమ):మే 28(పెనమలూరు): ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామం లో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు గంట పూర్ణచంద్రరావు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రావెళ్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి, పార్టీ స్థాపించిన కొద్ది నెలల్లోనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, పేదవారికి కూడు--గూడు--గుడ్డ కల్పించే కార్యక్రమాలు, ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లే విధానాలు వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. అలాగే పరిశ్రమల స్థాపన, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ప్రభుత్వ ఖాళీల భర్తీ, రహదారులు, ప్రాజెక్టులు, ఆస్పత్రులు, విద్యారంగం అభివృద్ధికి ఎన్టీఆర్ విశేష కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ అమరావతి రాజధాని అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, డీఎస్సీ భర్తీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కలపాల మల్లేశ్వరరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి చేపత్తిన శివన్నారాయణ పండు, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పామర్తి శ్రీనివాసరావు, కోట అంజయ్య, కొడాలి రాకేష్, కొల్లూరు నాగరాజు, పోతురాజు రాము, రంప విష్ణురావు, రంప రాజేశ్వరి, అనగాని శివరామకృష్ణ, అహ్మద్ రాజు, పొదిలి సామేలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం

ఎన్‌టీఆర్ జిల్లా, మే 28 : తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్)గారి కీర్తిప్రతిష్టలు అజరామరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, సమాజ సేవకు ఎన్‌టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్‌టీఆర్ అమలుచేసిన విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని.. పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్‌టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేద్దామన్నారు.


## త్యాగానికి ప్రతీక బక్రీద్ సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉండాలి -ఎమ్మెల్యే రాము





(ప్రజా సీమ):మే 28 గుడివాడ:త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అల్లాహ్ ఆదేశాన్ని శిరసావహించిన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతిని ఈ పండుగ గుర్తుచేస్తుందన్నారు. గుడివాడలో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల గుల్జార్ చౌక్ మసీదు ప్రాంగణంలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనలకు విచ్చేసిన ఎమ్మెల్యే రామును ముస్లిం సాంప్రదాయం ప్రకారం మైనార్టీ నేతలు సత్కరించారు. అనంతరం ప్రార్థనలు ముగిసిన తర్వాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఎమ్మెల్యే రాము బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు చెప్పారు. మన గుడివాడ నియోజకవర్గంలో అన్ని మతాల వారు, కులాల వారు సోదరభావంతో కలిసిమెలిసి ఉండటం సంతోషకరం అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందనీ,మైనార్టీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గుడివాడలో మైనార్టీల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాననీ పేర్కొన్నారు. బక్రీద్ వేడుకల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, మైనార్టీ నేతలు షేక్ ఇబ్రహీం, సయ్యద్ జబీన్, జానీ షరీఫ్, షేక్ సర్కార్, మహమ్మద్ రఫీ, నూర్, సర్తాజ్ పాషా, మోబీన్, హఫీజ్ , నాగుల, సోము, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జీవితం నేటి తరానికి ఆదర్శం -- జిల్లా కలెక్టర్





(ప్రజా సీమ)మచిలీపట్నం: మే 28 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.గురువారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన కలెక్టరేట్కు సైకిల్ పై వచ్చి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి పేద ప్రజల పక్షాన నిలిచారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సామాన్య ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన సేవలు, ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ ఇతర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## ఈ 3 డ్రింక్స్ తాగితే క్యాన్సర్ జన్మలో రాదట! హార్వర్డ్ డాక్టర్ చెప్పిన కీలక విషయం



క్యాన్సర్..ఈ పేరు వింటే చాలామంది గుండెల్లో వణకుపుడుతుంది. ఒకప్పుడు క్యాన్సర్ ని ధనవంతుల రోగంగా పరిగణించేవాళ్లు.. అయితే ఇప్పుడు మారిన ప్రజల జీవనశైలి,ఆహార అలవాట్లు కారణంగా అందరినీ టెన్షన్ పెడుతుంది. క్యాన్సర్ లో రకరకాలు ఉన్నాయి. కొన్ని రకాల క్యాన్సర్లు అయితే చివరి స్టేజ్ దాకా బయటపడవు. కనీసం దాని లక్షణాలు కూడా కనబడుతుంది. తీరా క్యాన్సర్ వచ్చింది అని తెలుసుకునే సరికి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం మనదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. అయితే మనం క్యాన్సర్ బారిన పడకూడదంటే వెంటనే మన జీవనశైలి,ఆహార అలవాట్లను మార్చుకోవడం తప్పనిసరి. రుచిగా ఉందని ఏది పడితే అది తినడం, ఏది పడితే అది తాగడం వంటి అలవాట్లను వెంటనే మార్చుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. అయితే భవిష్యత్తులో మీరు క్యాన్సర్ బారిన పడకూడదు అంటే మీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేయాల్సిందే. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫుడ్స్ తినడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే 3 రకాల డ్రింక్స్ గురించి హార్వర్డ్ ట్రైన్డ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో ఓ వీడియో ద్వారా సూచించారు. డాక్టర్ సేథీ చెప్పిన ఆ 3 యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఏవో ఇక్కడ చూడండి. యాంటీ క్యాన్సర్ డ్రింక్స్ ఇవే గ్రీన్ టీ డాక్టర్ సేథీ ప్రకారం.. గ్రీన్ టీ తరచుగా తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో క్యాన్సర్ తో పోరాడటానికి సాయపడే కాటెచిన్ మాచా అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కాబట్టి ప్రతి రోజూ గ్రీన్ టీ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ప్రమాదానికి చెక్ పెట్టవచ్చు. గ్రీన్ స్మూతీ భవిష్యత్తులో క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ ఆకుపచ్చ కూరగాయలతో చేసిన స్మూతీలను తాగాలని డాక్టర్ సేథీ చెబుతున్నారు. ఇందుకోసం పాలకూర, దోసకాయ, కాలే ఆకుకూర,అల్లం,వాము అన్నీ కలిపి గ్రైండ్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. ఈ గ్రీన్ స్మూతీ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండి ఉంటుంది. దీనిని రోజూ తాగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని డాక్టర్ సేథీ చెప్పారు. పసుపు పాలు మన వంటగదుల్లో తప్పనిసరిగా ఉండే పదార్థాం పసుపు. ఈ పసుపు మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. క్యాన్సర్ ప్రమాదాన్ని ఇది చాలావరకు తగ్గించగల పవర్ ఫుల్ పదార్థాం పసుపు. పసుపులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలున్నాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలో సాయపడుతుంది. పసుపులో ఉండే కుర్కుమిన్ అనే సమ్మేళనం శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. డాక్టర్ సేథీ సూచించిన ప్రకారం పసుపు పాలను ఎలా తయారుచేయాలంటే..ఒక గ్లాసు బాదంపాలలో పసుపు,నల్ల మిరియాల పొడిని కలిపి తాగవచ్చు.

## ఎముకలకు పుష్టి,ఎన్నో అనారోగ్యాలకు సంజీవని 'గోంద్ లడ్డు'..ఎలా చేసుకోవాలంటే






మనదేశంలో ముఖ్యంగా నార్త్ ఇండియాలో అత్యంత ప్రజాదరణ పొందిన, పోషకమైన వంటకాల్లో గోంద్ లడ్డు ఒకటి.సాధారణంగా దీన్ని చలికాలంలో ఎక్కువగా తయారుచేస్తుంటారు. మిగతాకాలాల్లో కూడా దీన్ని తయారుచేస్తుంటారు. ఇది కేవలం రుచికరమైన తీపి వంటకం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేసే ఒక బలవర్ధకమైన ఆహారం. సంప్రదాయబద్ధంగా ప్రసవం తర్వాత స్త్రీలకు, అలాగే చలికాలంలో శరీరానికి వెచ్చదనాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచడానికి,ఎముకలకు పుష్టినిచ్చే ఈ లడ్డూలను తయారుచేస్తారు. గోంద్ లడ్డు తయారీకి సాధారణంగా ఇంట్లో లభించే, సులభంగా దొరికే పదార్థాలు అవసరం అవుతాయి. ఈ పదార్థాలన్నీ పోషకాలతో నిండి ఉంటాయి. గోంద్ లడ్డూని మీ ఇంట్లోనే సలుభంగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

గోంద్ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు -గోంద్ -బాదంపప్పు -జీడిపప్పు -ఖర్బూజ గింజలు -నెయ్యి -గసగసాలు -ఎండుకొబ్బరి తురుము -గోధుమ పిండి -బెల్లం.

గోంద్ లడ్డు తయారీ విధానం -ముందుగా పావు కప్పు బాదంపప్పు,పావుకప్పు జీడిపప్పులను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. మొత్తం కలిపి అరకప్పు ఉండాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 1 కప్పు ఎండుకొబ్బరి తురుము వేసి మీడియం మంట మీద 2-3 నిమిషాలు వేయించి ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే 2 టేబుల్ స్పూన్ల గసగసాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న బాండీలోనే పావు కిలో నెయ్యిలో కొంత వేసి అందులో కట్ చేసుకున్న డ్రైఫ్రూట్స్, 2 టేబుల్ స్పూన్ల ఖర్బూజ గింజలు కూడా వేసి 1 నిమిషం తక్కువమంట మీద వేయించి తీసి పక్కన పెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేశాక ఇందులో 100 గ్రాముల గోంద్(అకాసియా గమ్)వేసి వేయించాలి. గోంద్ వేగి సగ్గుబియ్యంలా పొంగుతుంది. అప్పుడు దాన్ని తీసి ఓ ప్లేట్ లో పెట్టుకోండి. -వేయించిన గోంద్ చల్లారిన తర్వాత దాన్ని మిక్సీ గిన్నెలో వేసి 2-3 సార్లు పల్స్ ఇస్తూ చేసుకుంటే చాలు. -ఇప్పుడు స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి వేడి చేసి అందులో 100 గ్రాముల గోధుమ పిండి వేసి మంచి రంగు,సువాసన వచ్చేదాకా కలుపుతూ వేపుకోవాలి. -గోధుమపిండి మంచి సువాసన వస్తున్న సమయంలో దాన్ని వేయించి అన్నీ పెట్టుకున్న ప్లేట్ లో వేసేయండి. మక్సీలో పల్స్ చేసుకున్న గోంద్ కూడా ఇందులో వేసి మొత్తం అన్నీ కలిసేలా కలుపుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఇంకొంచెం నెయ్యి వేసి అందులో 250 గ్రాముల బెల్లం తరుము వేసి ఓ తీగ పాకం వచ్చేదాకా మరిగించాలి. పాకం చిక్కగా ఉన్నప్పుడు అందులో అర టేబుల్ స్పూన్ యాలకల పొడి,అర టేబుల్ స్పూన్ సొంటి పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆపేసేయండి. -ఇప్పుడు బెల్లం పాకంలో వేయించిన పదార్థాల మిశ్రమం మొత్తం వేసేసి బాగా కలిపి 5 నిమిషాలు పక్కన ఉంచండి. -మిశ్రమం కొంచెం వేడిగా ఉన్నప్పుడే చేతికి నెయ్యి రాసుకొని కొంచెం కొంచెం మిశ్రమాన్ని తీసుకొని అడ్డూల్లా చుట్టుకోండి. అంతే గోంద్ లడ్డు రెడీ.

## ఘాటుగా,కారంగా..మిగిలిపోయిన అన్నంతో ఘుమఘుమలాడే తమలపాకు రైస్



మిగిలిపోయిన అన్నంతో ఎగ్ ఫ్రైడ్ రైస్, పులిహోర,టమాటో రైస్ వంటివి చేసుకునే బదులు ఓ సారి తమలపాకు రైస్ రెసిపిని ట్రై చేయండి. ఘాటుగా కారంగా ఘుమఘుమలాడుతూ చాలా రుచిగా ఉంటుంది తమలపాకు రైస్. మిగిలిపోయిన అన్నం అనే కాదు అప్పటికప్పుడు వండిన అన్నంతో కూడా ఇది ప్రిపేర్ చేసుకోవచ్చు. లంచ్ బాక్సులకి కూడా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఆరోగ్యానికి బోలెడంత మేలు చేసే తమలపాకులతో చేసే ఈ రైస్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా ప్రిపేర్ చేసుకోవాలో ఇక్కడ చూడండి.

తమలపాకు అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు -పల్లీలు -ఎండుమిర్చి -తమలపాకులు -ఉల్లిపాయలు -ఆయిల్ -ఉప్పు -పసుపు -జీలకర్ర -ఆవాలు -నువ్వులు -మినపప్పు -వెల్లుల్లి.

**తమలపాకు రైస్ తయారీ విధానం** -ముందుగా స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో 10 వెల్లుల్లి రెబ్బలు, 2 టేబుల్ స్పూన్ల మినపప్పు వేసి మినపప్పు మంచి సువాసన వచ్చి రంగు మారే సమయంలో ఇందులో 5 ఎండుమిరపకాయలు వేసి వేపండి. -ఇప్పుడు అందులో రెండున్నర టేబుల్ స్పూన్ల నువ్వులు వేసి చిట్లనిచ్చి స్టవ్ ఆఫ్ చేసేయండి. -తర్వాత ఈ మిశ్రమం మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిగా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద అదే గిన్నె పెట్టి అందులో 4 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేసి అందులో పావు కప్పు పల్లీలు వేసి ఎర్రగా వేగనిచ్చాక ముప్పావు టీస్పూన్ జీలకర్ర, ముప్పావు టీస్పూన్ ఆవాలు, 1 కప్పు ఉల్లిపాయ తరుగు, రుచికి సరిపడా ఉప్పు, చిటికెడు పసుపు వేసి వేపుకోండి.ఉల్లిపాయలు మెత్తబడిన తర్వాత అందులో 5 తమలపాకుల సన్నని తరుగు వేసి మూడు నిమిషాలు వేపుకోండి. ఎక్కువగా వేపితే తమలపాకుల్లోని ఘాటు,సువాసన పోతాయని గుర్తుంచుకోండి. -తర్వాత అందులో వండిన అన్నం లేదీ మిగిలిపోయిన అన్నం,గ్రైండ్ చేసుకున్న పొడి వేసి పెద్ద మంట మీద 2-3 నిమిషాలు కలబెడుతూ ఉండండి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే తమలపాకు అన్నం రెడీ.

## టీ,కాఫీ బదులు ఇది 1 కప్పు తాగితే చాలు.. జన్మలో హాస్పిటల్ గుమ్మం తొక్కరు!



సగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలు -బెల్లం -సగ్గుబియ్యం -మఖానా -బాదంపప్పు -పిస్తాపప్పు -నెయ్యి -యాలకలు -కుంకుమ పువ్వు

సగ్గుబియ్యం మఖానా ఖీర్ తయారీ విధానం -ముందుగా పెద్ద సైజులో ఉండే అరకప్పు సగ్గుబియ్యం కనీసం 2 గంటలు నీళ్లలో నానబెట్టండి. -తర్వాత స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో అరకప్పు తురిమిన బెల్లం వేసి,ఇందులోనే పావు కప్పు నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. జస్ట్ బెల్లం కరిగిన తర్వాత 1 నిమిషం వేడి చేసా గిన్నెను పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేశాక 1 కప్పు ఫూల్ మఖానా వేసి ఫ్రై చేసుకోండి. 3-4 నిమిషాలు కలుపుతూ బాగా ఫ్రై చేసిన తర్వాత వీటిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న పాన్ లోనే మూడున్నర కప్పుల పాలు(750 %ఎశ్రీ%) పోసి అవి పొంగువచ్చేదాకా మరిగించుకోవాలి. -పాలు మరగడం ప్రారంభమయ్యాక అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి కలపండి. ఇందులో కొంచెం కుంకుమ్మ పువ్వు కూడా వేసి బాగా కలుపుతూ ఉడికించాలి -ఇదే సమయంలో ఓ మిక్సీ గిన్నెలో 10 బాదంపప్పులు, 1 టీస్పూన్ పిస్తా పప్పు, 4 యాలకలు వేసి మెత్తని పొడిలా గ్రైండ్ చేసుకోండి. -సగ్గుబియ్యం ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసుకున్న బాదం పిస్తా పొడిని వేసి బాగా కలిపి 1-2 నిమిషాలు ఉడికించాక ఇందులో సన్నగా తరిగిన 5 బాదంపప్పు ముక్కలు,ఫ్రై చేసి ఉంచిన ఫూల్ మఖానా వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. -కొద్దిగా చల్లారిన తర్వాత ఈ పాయసంలో ముందుగా తయారుచేసుకున్న బెల్లం సిరప్ ని వడకట్టి పోసి బాగా కలపండి. అంతే టేస్టీ సగ్గుబియ్యం మఖానా ఖీర్ రెడీ.


PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక


# సినిమా న్యూస్



## లేలేత అందాలతో మాయ చేస్తున్న ఆషికా రంగనాథ్!

అవకాశం తలుపు తట్టాలే కానీ నిరూపించుకోవడం ఎంత పని.. అని తమను తాము ప్రూవ్ చేసుకుంటున్న వారిలో ఆషికా రంగనాథ్ కూడా ఒకరు. తొలిసారి కళ్యాణ్ రామ్ హీరోగా వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా ఇషికా పాత్రతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఆషికా రంగనాథ్ మొదటి సినిమాతోనే తన లేలేత అందాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక తర్వాత నాగార్జున, రాజ్ తరుణ్, అల్లరి నరేష్ కాంబినేషన్లో విజయ్ బిన్నీ దర్శకత్వం వహించిన నా సామిరంగా సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో ఊహించని పాపులారిటీ దక్కించుకుంది. 2024 సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలా రెండు తెలుగు చిత్రాలతో ఊహించని క్రేజ్ దక్కించుకున్న ఆషికా రంగనాథ్ ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది. ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించ లేకపోయింది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రలో కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న రవితేజ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు కానీ ఇది ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ స్క్రీన్ ప్రెజెంట్స్ కి అభిమాను,లు ప్రేక్షకులు ముగ్ధులయ్యారు. ఆమె గ్లామర్ డోస్ కి హీటెక్కిపోయారు. ఇక ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి.. వశిష్ట మల్లిడి దర్శకత్వంలో నటిస్తున్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర సినిమాలో ఒక కీలకపాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అలాగే కార్తీ సర్దార్ సీక్వెల్ గా రాబోతున్న సర్దార్ 2 సినిమాలో కూడా ఈమె నటించింది. ఈ చిత్రం



కూడా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉండడం గమనార్హం. త్వరలోనే ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇలా ఒకవైపు తన సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్న ఈమె.. మరొకవైపు గ్లామర్ వలకబోస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునేలా ఫోటోలకు ఫోజులిస్తూ సోషల్ మీడియాలో మంట రాజేస్తోంది.

## 'ఇండస్ట్రీకి పెద్ద దిక్కు పెద్ది'.. జగ్గూభాయ్ ఓపెన్ స్టేట్మెంట్..



టాలీవుడ్ లో ఇప్పుడు అందరి చూపు పెద్ది మీదే ఉంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ భారీ పాన్ ఇండియా మూవీపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటుతుండగా.. తాజాగా సీనియర్ యాక్టర్ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు మరింత హైప్ తీసుకొచ్చాయి. సాధారణంగా తన పాత్రల గురించి తక్కువగానే మాట్లాడే జగ్గూభాయ్.. ఈసారి మాత్రం పెద్దిని ఇండస్ట్రీకి పెద్ద దిక్కుగా చెప్పడం ఆసక్తికరంగా మారింది. అంతేకాదు.. రంగస్థలం కంటే కూడా పెద్ది తనకు స్పెషల్ అని చెప్పడం ఇంకా చర్చనీయాంశంగా మారింది. సినిమాలో అప్పలసూరి పాత్రలో కనిపించనున్న జగపతి బాబు.. తాజాగా ప్రమోషన్స్‌లో పాల్గొంటూ పెద్ది గురించి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'పెద్ది రిలీజ్ ఇండస్ట్రీకి పెద్ద దిక్కు లాంటిది. సినిమా పాజిటివ్ గా ఎక్కడికో వెళ్లిపోతుంది' అంటూ ఆయన చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. థియేటర్ల పరిస్థితి, పెద్ద సినిమాలపై ఉన్న ఒత్తిడి మధ్య జగపతి బాబు ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతేకాదు.. తన కెరీర్ లో క్యారెక్టర్ రోల్స్ పరంగా చూసుకుంటే పెద్దినే నంబర్ వన్ మూవీ అని చెప్పడం కూడా సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. 'రంగస్థలం నాకు చాలా ఇష్టం. కానీ దానికి మించిన సినిమా పెద్ది. రంగస్థలంలో జగపతి బాబు కనిపిస్తాడు. కానీ పెద్ది సినిమాలో నేను కనిపించను' అని తెలిపారు. తన గొంతు వినకపోతే గుర్తుపట్టలేరని, పాత్రలో పూర్తిగా లీనమైపోయానని చెప్పడం సినిమాపై ఉన్న నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పటికే పెద్ది నుంచి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి కలిగించాయి. రామ్ చరణ్ ను కంప్లీట్ డీగ్లామర్, రస్టిక్ అవతార్ లో చూపిస్తున్న బుచ్చిబాబు.. మరోసారి ఎమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉప్పెన తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ముందు నుంచే అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా విలేజ్ ఎమోషన్స్, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్, భారీ విజువల్స్ కలిసి సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయనే టాక్ వినిపిస్తోంది. సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే దివ్యేందు శర్మ, జగపతి బాబు, ఉపేంద్ర లిమయే, కృతిశెట్టి, జాన్ విజయ్, చమ్మక్ చంద్ర, దయానంద్ రెడ్డి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

## ఉల్లిపొర లాంటి చీరలో గ్లామర్ విందు వడ్డిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



అందం, అభినయంతో అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ప్రభాస్ బ్యూటీగా మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది రిద్ధీ కుమార్. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ ఆ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి, తన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. మహారాష్ట్ర కోపర్గావ్ షిరిడీ ప్రాంతానికి చెందిన రిద్ధీ.. 2018లో తొలిసారి అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వంలో వచ్చిన తెలుగు యాక్షన్ రొమాంటిక్ కామెడీ చిత్రం లవర్ ద్వారా సినీ ఇండస్ట్రీకి పరిచయమయ్యింది. రాజ్ తరుణ్ హీరోగా వచ్చిన ఈ సినిమా ద్వారా రిద్ధీ హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే పరవాలేదనిపించుకున్న ఈమె.. ఆ తర్వాత 2021 లో క్యాండీ, 2022లో క్రాష్ కోర్స్ , హ్యూమన్, హ్యాక్ క్రైమ్ ఆన్లైన్ వంటి వెబ్ సిరీస్ లతో ప్రేక్షకులను మెప్పించింది. 2022లో రాధే శ్యామ్ సినిమాలో నటించి ప్రభాస్ కి కాస్త దగ్గరైన ఈమె.. 2026లో ఏకంగా ది రాజా సాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ లో ఒకరిగా నటించి, మరింత ఆకట్టుకుంది. ముఖ్యంగా రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ పక్కన ఎక్కువ స్పేస్ లభించిన హీరోయిన్ గా పేరు దక్కించుకుంది ఈ ముద్దుగుమ్మ. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ ఏడాది సంక్రాంతికి భారీ అంచనాల మధ్య వచ్చింది. కానీ ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అయితే రిద్ధీ కుమార్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం మరికొన్ని సినిమాలలో బిజీగా ఉన్న ఈమె.. ఇంకొక వైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఉల్లిపొర లాంటి చీర ధరించి..తన అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా సున్నితమైన క్యూలు ఫ్యాబ్రిక్ పై అత్యంత క్లిష్టమైన క్రిస్టల్ ఎంబ్రాయిడరీతో రూపొందించిన చీరను ధరించింది. ఇక దీనిని హర్షిత రావు ఫ్రీ స్టిచ్డ్ చేశారు. ఇక అలాగే ఈ దుస్తులకు కాంబినేషన్లో హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ అన్ కట్ బ్లౌజు ధరించి తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. అలాగే సిల్వర్ జువెలరీలో భాగంగా చెవి దిద్దులు, బ్యాంగిల్స్ ని ధరించింది నెక్కును బోసిగా ఉంచి.. సాంప్రదాయ శైలికి ఆధునిక సౌలభ్యం తో మేళవించి.. లేత గోధుమ రంగులో ఉన్న చీరను కట్టుకొని మెస్మరైజ్ చేసింది. ఇక చీర కట్టులో సింపుల్ లుక్ లో కనిపించి హొయలు పోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

## భార్య దర్శకత్వంలో భర్త నటన!

బాలీవుడ్‌లో ఆదర్శవంతమైన జంటలలో అశుతోష్ రాణా, రేణుకా షహానే ఒకరు. ఇటీవలే 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తాజాగా వ్యక్తిగత బంధాన్ని వృత్తిపరమైన సరికొత్త మైలురాయి వైపు నడిపిస్తున్నారు. నటిగా, దర్శకురాలిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రేణుకా షహానే తొలిసారి భర్త అశుతోష్ రాణాను ప్రధాన పాత్రలో ఓ లఘు చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీంతో ఈ సరికొత్త డైరెక్టర్-యాక్టర్ కాంబినేషన్ చిత్ర పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సందర్భంగా రేణుక ఆసక్తిర విషయాలు పంచుకున్నారు. నిజ జీవితంలో ఎంతటి అద్భుతమైన భాగస్వాములైనా? కెమెరా వెనుక, కెమెరా ముందు వృత్తిపరమైన సంబంధాన్ని విజయవంతంగా కొనసాగించడం సవాలుతో కూడుకున్న విషయమని రేణుక అభిప్రాయపడ్డారు. తొలిసారి భర్తను డైరెక్ట్ చేసేటప్పుడు సహజంగానే కొంత ఆందోళన.. ఉత్కంఠ ఉంటాయని.. ఇది ఒక రకమైన జూదం లాంటిదన్నారు. అయితే సెట్స్‌పై తామిద్దరి పనితీరు తాను ఊహించిన దానికంటే ఎంతో అద్భుతంగా ఉందని దర్శకురాలిగా, నటుడిగా గొప్ప బృందంగా నిరూపించుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే అశుతోష్



రాణా నటనపై రేణుక ప్రశంసల జల్లు కురిపించారు. దర్శకుడి ఆలోచనలకు పూర్తిగా లొంగిపోయే అద్భుతమైన నటుడు కొనియాడారు. గతంలో అశుతోష్ నటించిన చిత్రం -సంఘర్ష్- సమయంలో దర్శకురాలు తనూజతో ఆయన పనిచేసిన విధానాన్ని తాను గమనించానని, అశుతోష్‌ను ఒక మట్టి ముద్దలా ఎలాగైనా మలచుకోవచ్చని అన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma